తరువాత ముఖ్యమంత్రితో మాట్లాడితే వీటిని తొలగించడం జరిగింది. అప్పటివరకు రైతాంగం ఇబ్బంది పాలైన విషయం మాత్రం వాస్తవమే, అందరికీ తెలుసు. కృష్ణా జిల్లాలో ఈ విధంగా కలక్షన్ చేశారన్న విషయం ప్రతి నోటా వినిపిస్తోంది. మంత్రిగారికి ఇవ్వడానికి ఫలానా వ్యక్తికి నేను రెండువేలు ఇచ్చానని ఇచ్చినాయన వాంగ్మూలం ఇస్తే ఈ ప్రభుత్వం, ఈ మంత్రిగారు అధికారంలో ఉండగా దానిపై ఎంక్వయిరీ జరిపిస్తారా ? అందువల్ల. నిజంగా మీరు సీరియస్‌గా ఉంటే ఎంక్వయిరీ జరిపించండి. మేము జుడిషియల్ ఎంక్వయిరీ పెట్టమన్నాం సి.బి.ఐ. ఎంక్వయిరీ అని మీరు ఆఫర్ చేసారు.

శ్రీ యం. ఓంకార్ :—అసెంబ్లీలో చర్చ జరిగిన తరువాత చర్చను ఆధారం చేసుకొని మంత్రిగారు ఆ స్టేట్‌మెంట్ ఇచ్చారు. పైగా స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత ఇంకో ఆదనపు వార్త ఈనాడులోనూ, ఇతర పత్రికలలోనూ వచ్చింది. మంత్రిగారి కొడుకో, అయన బంధువో లేక దగ్గరి వారు ఎవరో విజయవాడలో ఒక హోటల్లో కూర్చుని కలెక్షన్స్ చేస్తూ ఉండడం, పోలీసువారు వెంటపడడం, తరువాత ఆయన హైదరాబాదుకు పారిపోయి రావడం జరిగిందని వార్త వచ్చింది. చాలా పెద్ద సెన్సేషన్ ఇది. ఇది రహస్యమేమీ కాదు. ఇంత తీవ్రంగా బజారులో పడి అందరి నోటా అనుకున్న తరువాత కూడా ఏదో టెక్నికల్ కారణం చేత రిటన్ కంప్లెయింట్ లేదు, పైగామా ఫేసి కేసు లేదని అంటే మరి ఆ వార్త ప్రకటించిన పేపరు మీద ఎందుకు డిఫమేషన్ సూటు వేయలేదు ? మీరు నిర్దోషులని ఎందుకు రుజువు చరుచుకోరు ? అందువల్ల నేను మనవి చేసేది పేపర్లో వచ్చిన వార్తను, మేము శాసన సభలో వెలిబుచ్చిన అభిప్రాయాలనూ రిజెక్ట్ కంప్లెయింట్‌గా తీసుకోవాలి. పైగామా ఫేసి ఉందని రుజువైంది. దీనిని సంకోచించడం అంటే అర్థం లేని విషయం. కాబట్టి దీని ఆధారంగా ఇప్పుడైనా సి బి ఐ ఎంక్వయిరీ పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—సర్, మనం ఒక ప్రత్యేక స్టాండర్డ్ పబ్లిక్ లైఫ్‌లో మెయిన్‌టెయిన్ చేయవలసిన అవసరం వుంటుంది. ఎందుకంటే every public man, whether it is on this side or that side, he is always subjected to certain criticism some justified: some unjustified. రేపు పొద్దున వెంకయ్యనాయుడుగారు ఏదోచేసారని, ఓంకార్‌గారు ఏదో చేసారని పైగామాలో వస్తే ఆపెన్ స్టేట్‌మెంటును ఆధారం చేసుకొని సి.బి.ఐ ఎంక్వయిరీలు వేసుకొంటూపోతే చానికి అంతం వుండదు. సి.బి.ఐ. ఎంక్వయిరీకి గాని, వి.సి.బి. ఎంక్వయిరీకిగాని పైగామా ఫేసి కేసు అన్నది ఉండాలి. ఎప్పుడైనా వరే టాంజెబుల్‌గా ఇన్‌ఫర్మేషన్ ఉండాలి. ఎవరు ఇచ్చారు, ఎక్కడ ఇచ్చారు, ఎవరికి ఇచ్చారు Give us some concrete tangible information. Who is the person who can bare it out and who are the persons who can bare it out ఇలాంటి డిఫినెట్ ఇన్‌ఫర్మేషన్ ఇచ్చి This is information and these are the persons who will substantiate the allegations అని చెపితే వ్యవహరిస్తుంది కాని మాకు వారు చెప్పారనడం, అయనకు ఎవరు చెప్పారంటే

మరొకరు అయనకు చెప్పారనడం, మరొకాయనకు ఎవరు చెప్పారండి అంటే వేపర్లో అయన చూసాడనడం, ఈ విధంగా హియర్ సే ఎవిడెన్స్ అనేది ఎప్పుడూ మంచిది కాదు దానిపైన ఎలాంటి ఎంక్వయిరీని ఇనిషియేట్ చేయడానికి వీలు ఉండదు.

(శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :— ఈ చట్టాలను అడ్డం పెట్టుకొని వారి 10.20 a. m.
మంత్రులను వారు రక్షించుకోదలచుకుంటే మేము చేయగలిగింది ఏమి లేదు. స్పష్టంగా మంత్రిగారి బంధువులు లాడ్జిలో ఉంటే పోలీసు వారు వెళ్లి రెయిడ్ చేస్తే రు. 86 వేలు దొరికింది అడ్రస్ కూడ పోలీసు డిపార్ట్‌మెంట్‌కు యిచ్చాడు. అనుమానం లేకపోతే పోలీసు ఎందుకు రెయిడ్ చేశారు హోటల్ పైన? On what case police raided the hotel?

Sri E. Ayyapu Reddy:—He is incorrect. Let Mr. Naidu give affidavit.

(శ్రీ ఎమ్ వెంకయ్యనాయుడు :—వారిని ఎంక్వయిరీ వేయమనండి. ఆఫిడవిట్స్ చాపంతట అదే వస్తుంది. ఎంక్వయిరికి సిద్ధంగా లేకుండా యిచ్చినటువంటి మనుష్యులను హారాస్ చేయడం కోసం ప్రభుత్వం పని చేస్తున్నది. అలు ఎందుకు విజయవాడలో దుర్గా హోటల్ పైన పోలీసు వారు దాడి చేశారు. దాడి చేసినప్పుడు దొరికిన సమాచారం ఏమిటి? 86 వేల రూపాయల సూట్ కేస్ అక్కడ ఉన్నమాట వాస్తవమేనా? ఆ దొరికిన వ్యక్తి మంత్రికి బంధువు అనే విషయాన్ని ప్రభుత్వం విచారణ చేసినదా? లేకపోతే యిప్పుడు విచారణ చేయిస్తారా?

(శ్రీ ఎమ్. ఓంకార్ :—ఇవ్వాళ గౌరవనీయులైన మంత్రిగారు ఎవరూ ప్రాతపూర్వకంగా యివ్వలేదు అన్నారు, గాని ప్రాతపూర్వకంగా కంప్లయింట్ యివ్వండి అని ఒక్క మాట అన్నారా? ఆ రోజున వారు చేస్తాము అంటే చేసారుగదా అని నమ్ముకున్నాము. అసలు 60 పర్సంట్ లెవి అనేది ఏ సర్‌కమ స్టెన్‌సెస్‌లో జరిగింది. ఏ సర్‌కమస్టెన్‌సెస్‌లో ఉపసంహరించుకున్నారు? అది ఒక సర్‌కమ్‌స్టెన్షియల్ ఎవిడెన్స్ వారి ముందు ఉన్నది గదా? సాధారణమైన పరిస్థితులలో డబ్బు తీసుకున్న వద్దతులలో అది విధించబడింది. తేలిపోయింది. వారు అది కాదనడం కాగా ఉండదు. వారు తమ వైఖరిని మార్చుకొని ఎంక్వయిరికి సిద్ధపడతారా అని మీ ద్వారా కోరుతున్నాను.

re: (2) Strike by the Teachers of Polytechnic Colleges.

(శ్రీ టి. వాయల్పిరాదారి :— (సాంకేతిక విద్యా, భారతీయ వైద్య శాఖా మంత్రి) అధ్యక్షా, డెమాన్‌స్ట్రేటర్లు, అసిస్టెంటు లెక్చరర్లు లెక్చరర్లకేడర్లను ఒకేఒక లెక్చరర్ల కేడరుగా కలిపివేయాలని పాలిటెక్నిక్ టీచర్లు చాలాకాలం నుండి కోరుతున్నారు. పర్యవసానంగా రూ. 750—1800 ల స్కేలుతో ఉన్నటువంటి అసిస్టెంటు లెక్చరర్ల పదవులకు, రూ. 650—1100

స్కేలుతో ఇప్పుడున్న డెమాన్‌స్ట్రేటర్ల పదవులకు బదులుగా రూ. 900–1500 ల స్కేలుతో అసోసియేటెడు లెక్చరర్ కేడరును సృష్టించడానికి, సాంకేతిక విద్యా శాఖ డైరెక్టరు ప్రతిపాదన రూపొందించారు.

2. అసిస్టెంటు లెక్చరర్లు, డిమాన్‌స్ట్రేటర్లు గ్రాడ్యూయేట్లు అయిన సందర్భంలో అసిస్టెంటు లెక్చరర్ల కేడరులో 6 ఏళ్ల సర్వీసు వున్న అసిస్టెంటు లెక్చరర్లకు, డెమాన్‌స్ట్రేటర్ల కేడరులో 10 ఏళ్ల సర్వీసువున్న డెమాన్‌స్ట్రేటర్లను అసోసియేటెడు లెక్చరర్ల కేడరులోకి ప్రమోటుచేసే పథకాన్ని కూడా రూపొందించారు. ఈ పథకం ప్రభుత్వ పరిశీలనలో ఉండగా, 1–4–1981 నుండి సమ్మెచేయతలపెట్టినట్లు పాలిటెక్నిక్ టీచర్లు నోటీసు ఇచ్చారు. ఇందుకు ఒక పరిష్కారం కనుగొనే నిమిత్తం పాలిటెక్నిక్ టీచర్ల ప్రతినిధులతోను శాసన పరిషత్తు సభ్యులు వంటి అనధికార ప్రముఖులతోను చాలసార్లు చర్చించాను. ఇంతకు ముందు అనగా 1–5–81 తేదీన కూడా ఈ విషయం గురించి నలుగురు పాలిటెక్నిక్ టీచర్ల ప్రతినిధులతోను, సర్వశ్రీ ఎం. శ్రీ. మాణిక్యరావు, ఎం. బాలకృష్ణమ్మ, ఎం. మాధవరావు, ఎ. శ్యామసుందరరావు, హిమబిందురావు గార్లతో చర్చించాను. ఆ సందర్భంగా వారు ఇంజనీరింగు కళాశాలల్లో మదన్ కమిటీ నివేదిక ను అమలుపరుస్తున్నారని పేర్కొన్నారు. అంతేకుండా పాలిటెక్నిక్ కళాశాలల్లో అతి తక్కువ కేడరు పదవులు డిగ్రీ అర్హతకల లెక్చరర్ల పదవులుగా ఉండాలని, సదరు కమిటీ సిఫారసు చేసిందని, కూడా వారు నా దృష్టికి తీసుకు వచ్చారు.

3. ఉద్యోగుల సంఘాలు కోరిన డిమాండ్లకు అనుగుణంగా ప్రభుత్వం ఒక పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్లు ఈ సందర్భంగా నేను గౌరవనీయులైన సభ్యులకు మనవిచేస్తున్నాను. ఈ పథకం ప్రకారం, పదేండ్ల సర్వీసు పూర్తిచేసిన ప్రభుత్వ ఉద్యోగులకు వేతనంలో 'హయ్యర్ స్కేలు' చెల్లిస్తారు. 15 ఏండ్ల సర్వీసును సంతృప్తికరంగా పూర్తిచేసినవారికి అటుతరువాత 'హయ్యర్ పోస్టు' కు స్పెషల్ అడ్‌హాక్ ప్రమోషను ఇస్తారు. ఈ పథకం తాలూకు పూర్తి వివరాలను రూపొందిస్తున్నారు. త్వరలోనే ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీకాగలవని ఆశించబడుతున్నది. ఈ పథకం వల్ల పాలిటెక్నిక్ టీచర్ల కోరికలు కూడా చాలమటుకు నెరవేరగలదని ఆశిస్తున్నాము.

4. పైన చేర్చిన అడ్‌హాక్ ప్రమోషను తాలూకు పథకం వల్ల ప్రయోజనం కలగనట్టి పదేండ్ల సర్వీసు పూర్తిచేసినట్టి ఉద్యోగులకు లెక్చరర్ల జీతం స్కేలును ఇచ్చే విషయాన్ని ప్రభుత్వం సానుభూతితో పరిశీలించగలదని వారితో చర్చించేటప్పుడు చెప్పాను. ఇందుకు సంబంధించి పరిష్కరించవలసిన వ్యవహారాలు ఏమిటో పరిశీలిస్తున్నారు. సాధ్యమయినంత త్వరలో ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోగలుగుతుంది.

శ్రీ ఏమ్. ఓంకార్ :—స్పెషలిస్ట్ జరుగుతున్నదా, ఆగినదా !

శ్రీ టి. హయగ్రీవాచారి :—ఈ సభ్యులతో మాట్లాడిన తరువాత ట్రైబ్యునిక్ విత్‌డ్రా చేసుకొండి అంటే పూర్తి, ఫైనల్ ఎనౌన్స్‌మెంట్ అయ్యేదాకా మేము స్ట్రయిక్ విత్‌డ్రా చేసుకోము అని ఆ టీచర్స్ అన్నారు. ఒకటవ తారీఖున యిది అయింది రెండు మూడు రోజులు కెలవులు అయినాయి. ఇవ్వాళ దాని యొక్క వివరాలు అన్నీ తీసుకు వస్తున్నాము. బహుశ ఒకటి రెండు రోజులలో ఆ సమస్య పరిష్కారం అవుతుందని నేను ఆశిస్తున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్ :—అన్ని కోరికలు ఒకేసారి అంగీకరించుకున్నా ఎదైనా ఒప్పందం చేసుకొని వారికి తృప్తి కలిగించి ప్రభుత్వానికి ఉన్న పరిమితులలో అంగీకరించి వారి సమ్మెను త్వరగా పరిష్కారం చేసి విద్యా సాగేటట్లు చూడండి.

శ్రీ గొంతు లచ్చన్న :—చాల దీర్ఘమైన స్టేట్‌మెంట్ మంత్రిగారు చదివారు. ఆ కాపి టేబిల్ మీద పెడితే బాగా ఉంటుంది వారు చదివిన ప్రతిపాదనలన్నీ యిప్పుడు జరిగిన సంప్రదింపులవల్ల టీచర్స్ ఎసోసియేషన్ వారు అంగీకరించినట్లుగా మేము భావించవచ్చునా ?

శ్రీ టి. హయగ్రీవాచారి :—అంగీకరించడంలో కొద్ది తేడా వున్నది లెక్చరర్స్ కాడర్‌తో పాటుగా డిప్లమో హోల్డర్స్‌కు కూడ యివ్వడం కోరకు మొత్తం దీనిని ఎంత డబ్బు అవుతుంది ఏమిటి అనేది చూసి చెపుతాను అన్నారు. అంగీకారం అనేది చాల దూర లేదు. కొద్దిలో పరిష్కారం అయ్యేటట్లు ఉందని ఆశిస్తున్నాను.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:—మంత్రిగారు స్టేట్‌మెంట్ ద్వారా పాలిటెక్నిక్ అధ్యాపకుల సమస్య ఆలోచిస్తున్నట్లుగా, వారి సమ్మె విషయం దగ్గర ఉన్నదని చెప్పారు. వారి కోరికలకు పరిష్కార మార్గం అట్టే దూరం లేదు. తొందరగా పరిష్కారం అవుతుందని అన్నారు. దూరం లేకపోవచ్చు గాని సమ్మె కొనసాగుతున్నది గదా ? అందుకోసమే వెంటనే విరమించుకొని ఆ మాత్రం దూరమే తగ్గించి వేసి వెయిటేజ్ యివ్వడమో, 10 సంవత్సరాలకుంటే 5 సంవత్సరాలకు తగ్గించో, ఏదో విధంగా ఈక్వలైజ్ చేసే పద్ధతిలో తొందరగా ఆలోచన చేస్తారా ?

శ్రీ టి. హయగ్రీవాచారి :—తొందరగా పరిష్కారం చేస్తాము.

మిస్టర్ స్పీకర్ :—కాల్ ఎటెన్షన్ కి సెపరేట్‌గా వున్నది. 4, 5 కాల్ ఎటెన్షన్స్‌కు సంబంధించి నేను ఒక సజెషన్ చేస్తున్నాను. ఇందులో వాళ్ళిన పేర్లు తీసుకుండా యింకా చూడవలసి అన్నీ కలిపి స్టేట్‌మెంట్ తయారు చేయమన్నాను దానికి మంత్రిగారు తయారు చేశారు. అన్ని గ్రామాలలో ఏ గ్రామానికి ఏ స్టేజ్‌లో ఉన్నదనేది స్టేట్‌మెంట్ తయారు చేసి సభ్యులకు అందే టట్లు చూడవలసిందని మంత్రిగారిని రిక్వెస్టు చేస్తున్నాను. ఇక్కడ దానిని గురించి తర్జుభర్జన చేసే దాని కంటే రేపో తేదీ మంత్రిగారి దగ్గర కూర్చుని అంది

విద్యుయల్ గా ఏప స్టేజ్‌లో ఎంత మటుకు చేయగలిగారు అని వారితో చర్చిస్తే ప్రజలకు చాల ఉపయోగకరంగా ఉంటుంది. We don't take up Call Attentions 4 and 5 now.

Sri P. Venkat Rao :—I have no objection. I am always ready. After the Assembly I will be in the office.

re: Strike by the Students of the Basic Training School at Umaravalli, Srikakulam District.

(శ్రీ) వి. వెంకట్రామిరెడ్డి:—అధ్యక్షా, (శ్రీ)కాకుళం జిల్లా, వామరపల్లి ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ సంస్థ ప్రిన్సిపాలు విద్యార్థులను వేధిస్తున్నట్లు ఓ గురు విద్యార్థులను సస్పెండు చేసినట్లు, విద్యార్థులు వంతులవారి నిరాహారదీక్ష చేస్తూ ఆందోళన జరుపుతున్నట్లు పేర్కొంటూ పార్లమెంటు సభ్యులు (శ్రీ) రాజ గోపాలరావు, శాసన సభ్యులు (శ్రీ) లక్ష్మీనారాయణ గారల పేరిట పాఠశాల విద్యాశాఖ డైరెక్టరుగారికి ఒక టెలిగ్రాం అందింది. ప్రిన్సిపాలు విద్యార్థులను వేధిస్తూ ఓ గురు విద్యార్థినిని సస్పెండు చేశాడని ఆరోపిస్తూ విద్యార్థులు కూడా ఒక విజ్ఞప్తిని సంపారు. ఆక్రమ ప్రవర్తన కారణంగా ఓ గురు విద్యార్థులను సస్పెండు చేసినట్లు ప్రిన్సిపాలు అంగీకరిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారికి 22-4-81న ఒక లేఖ వ్రాశారు పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యుల నుండి టెలిగ్రాం అందిన మీదట పాఠశాల విద్యాశాఖ డైరక్టరుగారు (శ్రీ)కాకుళం జిల్లా విద్యాశాఖ అధికారిని వెంటనే వామరపల్లికి పోయి విచారణ జరిపి తన నివేదికను పంపవలసిందిగా కోరారు. జిల్లా విద్యాశాఖాధికారి నుండి నివేదిక ఇంకా అంద వలసి ఉంది. కాగా, విద్యార్థుల్లో ఒక వర్గం నిర్వహించిన రెండు రోజుల దీక్ష 24న ఉపసంహరించుకోబడిందని పరిస్థితి ప్రశాంతంగా ఉందని తెలుపుతూ ప్రిన్సిపాలు నుండి ఒక టెలిగ్రాం అ దింది. అంతేకాకుండా పై తెలిపిన ఓ గురు విద్యార్థినిని తిరిగి చేర్చుకోవలసిందిగా తనను ఆదేశిస్తూ 25-4-1981న (శ్రీ)కాకుళం విద్యాశాఖ అధికారి ఉత్తరువులు జారీచేసినట్లు తెలియజేస్తూ ప్రిన్సిపాలు వ్రాసిన ఒక లేఖ కూడా అందింది. ప్రిన్సిపాలు తన 27-4-1981 తేదీగల ప్రొసీడింగులో తన పూర్వపు ఉత్తర్వులను రద్దుచేసి ఆ ఓ గురు విద్యార్థులు వెంటనే తరగతులకు హాజరుకావడానికి హాస్టలులో ఉండటానికి కూడా అనుమతించారు.

10-30 a.m. (శ్రీ) పి. (శ్రీ)రామమూర్తి:—అధ్యక్షా, ఇక్కడ ఒక విద్యార్థిని ప్రిన్సిపాల్ గారు వాచ్‌మన్ ద్వారా కబురు చేసినందువల్ల ఎందుకు కబురు చేశావని స్టూడెంట్సు అడిగితే వాచ్‌మన్, ప్రిన్సిపాల్‌గారు పిలువమంటే నేను ఆ అమ్మాయిని పిలిచాను అని చెప్పాడు, దానిపై యీ గొడవ వచ్చింది. ఆ వాచ్‌మన్‌ను పట్టుకొని కంప్లైంట్ యిస్తే యీ ఆయిదుగురు స్టూడెంట్సును సస్పెండ్ చేశారు. డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ద్వారా ఎంక్వయిరీ అంటున్నారు. మంత్రిగారు, ఇక్కడ ఇట్టువంటి సమస్యలున్నాయి; ఆడ పిల్లల సమస్య. ప్రత్యేక

re : Strike by the students of the Basic Training School, Uddanam Valley, Srikakulam Dt.

అధ్యక్షా, చార్జిషీట్ దాఖలు చేసి విచారణ జరిపించి, ఆ రిపోర్టును వెంటనే అసెంబ్లీ సెక్రటరీకి సెండ్ చేసి, ఎంక్వయిరీ జరిపిస్తే ఆ అమ్మాయికి న్యాయం జరగడానికి అవకాశం వుంటుందని విన్నవించుకుంటున్నాను.

శ్రీ వెంకటరామిరెడ్డి: అధ్యక్షా, ఎంక్వయిరీకి ఆర్డర్ చేసినట్లుగా చార్జిషీట్ మీ దగ్గరకు వస్తే మీరు ఫిల్లు చేసి సూచన కూడా కలిపి మీ కోర్టుకు పంపగలుగుతారు.

శ్రీ [illegible]:—అధ్యక్షా, ఈ పిల్లలందరూ గూడూరు తాలూకా పల్లపాళెం అనే ఏజెన్సీ ఏరియాలో వున్న మంత్రిగారి దగ్గరకు వెళ్ళలేదుగాని, ఆ ఏజెన్సీ ఏరియాలో ఆ మధ్యన గిరిజనులకు సంబంధించిన విషయాలలో చాలా ఇబ్బందులు వున్నాయని అందరికీ తెలుసు. ఆ ఇబ్బందులకు పైసూపాళెం లేకపోవడంవల్ల అవి ఇతనిపై ఎఫిడేవిట్ చెయ్యడానికి అవకాశం లేకపోయింది. ఇష్టం వచ్చినట్లుగా తమ స్టేటుమెంట్‌లో ఆ అమ్మాయి ప్రవర్తించిందని వార్తలు వచ్చాయి. అది ఏమిటో వారు పదవీచ్యుతులు కాబోయినప్పటికీ, మాకు తెలిస్తే ఒంటరిగా ఒక అమ్మాయిని ఎవరు బలాత్కారం చేయడానికి ఇంటికి పిలిపించుకోరు. చాలామంది విద్యార్థులు వచ్చి అడిగితే విండిక్టివ్‌గా వారిపై ఆయన చర్యతీసుకోరని ఆశిస్తున్నాను. ఉపాధ్యాయులకు శిక్షణనిచ్చే విద్యాశాఖ ఇది. ఈ శిక్షణ ఇలాంటిదే అయితే ఇంక మనకు రాబోయే ఉపాధ్యాయులు ఎట్లా వస్తారు; ఇలాంటి వాళ్ళకి, భవిష్యత్తులో అయిన తరువాత, ఎలాంటి శిక్షణనిస్తారో ఆలోచించవలసిందిగా మంత్రిగారు మంత్రాలను వీధిలో నిలబెట్టి కొరడాదెబ్బలు కొట్టవలసి వస్తుందన్నారు. వీళ్ళని కూడా అట్లాగే కొట్టించాలి. ఎంక్వయిరీలో ఇంతటి అఘాయిత్యం చేయడానికి ప్రయత్నించారని రుజువైతే ఏమి చర్యతీసుకోవడం జరుగుతుంది? వీరిపై కేసును తొలగించేస్తారా? అనేది మంత్రిగారు చెప్పాలి.

శ్రీ జి. రామన్న — అధ్యక్షా, ఇదివరకు కూడా ఇలాంటి సీరియస్ సంఘటనలు కొన్ని ఉపాధ్యాయులపై వచ్చినట్లు తెలుస్తున్నది. అది నిజమేనా? వీరిపై డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ ఆఫీసర్ రిపోర్టునకుగాను లేక, రాష్ట్ర స్థాయిలో డిపార్టుమెంటల్‌గా ఎంక్వయిరీ ఆర్డర్ చేయడం జరిగిందనేది నిజమేనా? అలాగే ఈ న్యాయంలో కూడ రెండు కమిటీలున్నాయా?

శ్రీ డి. సీతారామలు: — అధ్యక్షా, ఈ ఉమరపల్లి టీచర్స్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ మాగాణికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్నది. అయితే అక్కడ జరిగిన వాస్తవ విషయాలు నాకు తెలియవు. ముఖ్యంగా, యీ పిల్లిన్సిపాల్ ఎనిమిది మాసాలుగుండి కొంతమంది లెక్చరర్లపైన, విద్యార్థులు విద్యార్థినుల పైన కక్షసాధించే చర్యలు తీసుకుంటున్నారు. ఇద్దరు లెక్చరర్లను, నలుగురు విద్యార్థినులను సస్పెండ్ చేశారు. ఇంతకుముందు పనిచేసిన చోట కూడా అయనకు బ్యాడ్ రికార్డు ఉన్నది. ఒక అమ్మాయిని బలాత్కరించడానికి ప్రయత్నించడం జరిగింది. ఈ పిల్లిన్సిపాల్‌ను వెంటనే సస్పెన్షన్‌లో పెట్టి, ఎంక్వయిరీ జరిపించాలి.

శ్రీ బి. వెంకటరామ రెడ్డి:—అధ్యక్షా, ఇవన్నీ విచారణ జరుపుతున్నారని మనవి చేస్తున్నాను. గౌరవసభ్యులు ఇచ్చిన సమాచారాన్ని మనసులో పెట్టుకోవడం జరుగుతుంది. అతను నేరం చేసినట్లు రుజువైతే, దానికి అనువైన శిక్ష ఇవ్వబడుతుంది. రుజువైన తరువాత.

## PAPER LAID ON THE TABLE OF THE HOUSE

G.O.Ms.No. 415 TR&B (TR. II) dept., d/27-12-1980
G.O.M.s.No. 244, TR&B (TR. II) dept., d/9-4-1981

Sri K. Rosaiah:— Sir, I beg to lay on the table;

A copy each of the following notifications as required under Sub-section (2) of section 9 of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963.

| G.O.No. and date. | date of publcation in the A.P. Gazette |
|---|---|
| 1. G.o.Ms.No. 415, TR&B (Tr.II) dept., dt. 27-12-1980. | 5-2-1981 |
| 2. G.O.Rt.No. 244, TR&B (Tr. II) dept., dt. 9-4-1981. | 10-4-1981 |

G.o.Ms.No. 114, TR&B (Tr.VII) dept., d/1-4-1981

Sri K. Rosaiah:—Sir, I beg th lay on the table:

Copies of the notification issued under G.o.Ms.No. 114, TR&B(Tr.VII) dept., dt. 1.4.1981 containing amendment to the Andhra Pradesh Motor Vehicles, 1964 as required under Sub-section (3) of Section 133 of the Motor Vehicles Act. 1939.

Annuling Interim direction to A.P. Administrtive Tribunal in R.P.No. 23/81.

Sri B. Venkatarama Reddy :—Sir, I beg to lay on the table:

"A copy of the special order made under the proviso to clause (5) of article 371-D of the constitution and published in part-I Extrordinary of the Andhra Pradesh Gazette dated 20th March, 1981 annuling the interim direction dated the 22nd January, 1981 of the Andhra pradesh Administrtive Tribunal in R.P.No.23 of 1981, as required by clause (6) of the said article."

Mr. Spcaker : —Papers laid on the Table.

## GOVERNMENT BILLS:

### The Andhra Pradesh Gram Panchayats And Panchayat Samithis And Zilla Parishads Acts (Second Amendment)Bill,1981

Sri P. Seshavataram:— Sir, I beg to move:

Andhra Pradesh Education Bill, 1979.

That leave be granted to introduce the Andhra Pradesh Gram Panchayats and Panchayat Samithis and Zilla Parishads Acts (Second-Amendment) Bill, 1981

Mr. Speaker:—Motion moved.

The question is:

"That Leave be granted to introduce the Andhra pradesh Gram Panchayats and Panchayat Samithis and Zilla Parishads Acts (Second Amendment) Bill,1981.

The Motion was adopted and the Bill was introduced.

(Mr. Deputy Speaker in The Chair)

## ANNOUNCEMENT

Mr. Deputy Speaker:—I am to announce to the House that the Amendments to the following Bill be received upto 4 p.M. to-day, the 4th May 1981:

1. The Nagarjuna University and Kakatiya University Acts (Amendment) Bill, 1981.

The Jawaharlal Nehru Technological University (Amendment) Bill, 1981.

## GOVERNMENT BILL

## ANDHRA PRADESH EDUCATION BILL, 1979

(Clause 7 Continued)

10-40 a.m.

శ్రీ పి. సుందరయ్య:—ఏడు సంవత్సరాలు కంపల్సరీ చేయాలనేది అంగీకరించడం జరిగింది. ఆ ఏడు సంవత్సరాలు ఏ సంవత్సరం నుంచి మొదలై ఏ సంవత్సరం వరకు ఉంటుందనేది వచ్చినప్పుడు—6–12 సంవత్సరాలా, 6–13 సంవత్సరాలా, 7–14 సంవత్సరాలా, 8–15 సంవత్సరాలా అనేది వచ్చినప్పుడు—మనం ఆలోచించవలసి ఉంది. 6 వ సంవత్సరంలో మొదలు పెడితే ఎప్పటికి పూర్తి అవుతుందో తెలియదు, మనక జాయంటు సెలక్ట్ కమిటిలో ఈ విషయమై ఏకగ్రీవంగా చేసిన రికమెండేషను ఉంది. 6–15 సంవత్సరాలని రికమెండేషను ఉంది. 17 సంవత్సరాలు వచ్చే వరకు చైల్డ్ అనే డిఫినిషన్ క్రిందికి వస్తాడు. అటువంటి వారిని, చిల్డ్రిన్‌ను, పని చేయించడం తప్పు అన్నారు. ఎన్ని సంవత్సరాలు చదివినప్పటికి కంపల్సరీగా చేసేది ఏడు సంవత్సరాలు మాత్రమే కనుక ఫెయిల్ అయే అవకాశాలున్నాయి కనుక జాయంటు సెలక్ట్ కమిటి అంగీకరించిన ప్రకారం 6–15 సంవత్సరాలు చేయాలని నా కోరిక. నా సవరణ ఉద్దేశం ఇది. దీనిని అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. వెంకట్రామిరెడ్డి: గౌరవ [illegible] ఎక్స్‌టెన్షన్ ఇవ్వలేకపోతున్నాం. ల్ దిఫీనిషన్ కింద పొవ్వాజ్‌లో ఎన్ని చేర్పులు చేయడం జరిగింది. ఐదు సంవత్సరాలు అంటని [illegible] వుండాలి అనుకుంటే ఎక్స్‌టెన్షన్ లేకుండా ఐదు సంవత్సరాలు ఎక్స్‌టెన్షన్ [illegible] పెట్టాలంటే దక్షిణాది రాష్ట్రాల్లో ఇంటిలో [illegible] అది, యూనిఫార్మిటీ కోసం అనేది ఒక కారణం. [illegible] వచ్చిన తరువాత కంపల్సరీ ఎలిమెంట్ పెట్టారు. ఐదు సంవత్సరాలకు పి.పి.టి ఆప్షన్ ఉంది. ఎవరైనా ఐదవ సంవత్సరంలో [illegible] ఆరు సంవత్సరాలు అన్నాం. అంటే [illegible] అంగీకరించలేకపోతున్నాను. [illegible] ఉద్దేశం. క్లాజ్ 7 (3)లో may అనే పదం [illegible] సవరించుకోవాలని కోరుతున్నాను.

10.50 a.m.

శ్రీ పూల సుబ్బయ్య: కంపల్సరీ ఎడ్యుకేషన్ [illegible] The education upto 8th standard shall be [illegible] and there after it shall be vocational and aptitudinal అనేవి [illegible] వుండాలి. చదువుకోవడం ఇష్టమైనవారు [illegible] వుండాలి 8వ తరగతి వరకు జనరల్ ఎడ్యుకేషన్ [illegible] సరే. దీనిలో ఏ కృషి లేదు. ఎ.ఏ, ఎం.ఏ.లు [illegible] అవుతుందో తెలియదు. ఎడ్యుకేషన్ కంపల్సరీ [illegible] లాభం లేదు. The education upto 8th standard shall be [illegible] there after it shall be vocational and aptitudinal [illegible] విద్యావిధానంలో మార్పు తెచ్చినవారమవుతాము. ఇది [illegible] కొంచెం ఫిట్ ఇన్ అయ్యేంతవరకు [illegible] మార్పును ఆమోదిస్తారనుకొంటాను.

శ్రీ ఎ. గోవిందరావు:—ఏ [illegible] డిస్కస్‌చేసి ఓటింగ్ పెట్టడం మంచిది.

శ్రీ వి. వెంకట్రామిరెడ్డి:—తొందరగా [illegible] మంచిది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి: నా అనుమానమేమంటే 21 రూపాయలు పెట్టి ప్యూనిటివ్ క్లాసులు పెట్టారు. నూటికి 80 మంది వ్యవసాయం [illegible] వున్నారు తమ పిల్లలకు తిండి పెట్టి, బట్ట యిచ్చే [illegible] తల్లిదండ్రులకు లేదు. ప్యూనిటివ్ క్లాసులు టీచర్లకు, డైరెక్టరుకు లేదు. అందరు పిల్లలు చదువుకోవాలి. ఇప్పటికి 31 సంవత్సరాలు వేస్ట్ చేశారు. పుష్ అండ్ డ్రైవింగ్ తప్పకుండా ప్రొవైడ్ చేస్తూ ప్యునిటివ్ క్లాసులు పెడితే బాగుంటుందేమో కాని ఏమీ యివ్వకుండా తల్లిదండ్రులను శిక్షిస్తామంటే విడ్డూరంగా వుంటుంది. మంత్రిగారు ప్రవేశ పెట్టిన బిల్లు బాగా పని చేస్తున్నదా లేదా, పిల్లలు బాగు పడుతున్నారా లేదా అని 5 సంవత్సరాలకొకసారి కమిటీ ఇనస్పెక్టు చేస్తుందట. ప్రభుత్వం నిద్రనుంచి

ఎప్పుడు కొత్త ప్లాన్లు అమలు వచ్చారు. ఏ సంవత్సరాలకొకసారి అనేవిధంగా ఏ సంవత్సరానికొకసారి రెవ్యూ అని పెట్టారు.

[illegible] : ఎడ్యుకేషన్ స్థితిగతులను బట్టి అవసరాన్ని బట్టి ఎప్పటికప్పుడు రివ్యూ చేయడం కోసం ఈ క్లాజ్ పెట్టడం జరిగింది. ఎప్పటికప్పుడు రివ్యూ చేయడం వల్ల మంచిదని భావించి ఈ క్లాజ్ పెట్టడం జరిగింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఎప్పటికప్పుడు చేస్తే బాగుంటుందని మంత్రిగారు అన్నారు.

[illegible] అమెండుమెంటులో "subsistance including food and clothing." ఇన్సర్ట్ చేయాలని జనార్ధనరెడ్డిగారు అన్నారు. ఫుడ్ అండ్ క్లోథింగ్ ఎక్స్‌క్లూడ్ చేయాలంటే దానికి తగిన వసతులు లేవు. అందువల్ల ఇన్‌క్లూడ్ చేయడానికి అవకాశం లేదని మనవి చేస్తున్నాను. తగిన ఇన్వెస్టిగేషన్ చేయించడానికి ప్రభుత్వం తీవ్రముగా కృషి చేస్తున్నది. ఆప్టలోనే ఫుడ్ అండ్ క్లోథింగ్ కూడా ఎక్స్‌క్లూడ్ చేసినట్లయితే యిబ్బందికరంగా వుంటుంది. అందుచేత అలా రివైజ్ చేయలేకుండా వున్నాను. కమిటీ "Consiting representatives from Eminent Educationists, teachers, students and Legislators." వుండాలని ఉద్దేశాన్ని [illegible] ఎమెండుమెంటుగారు తెలిపిన అభిప్రాయంలో, When the Committee is constituted it will certainlytake note [illegible] రెవ్యూ చేయడం సంబంధించిన అభిప్రాయాలను ప్రతి సంవత్సరం వుండాలన్నారు. ప్రతిసంవత్సరం కమిటీ సమావేశం గవర్నమెంటు రెవ్యూ చేస్తూ వుంటుంది. యూనివర్సిటీ ఫెడరేషన్ విషయంలో రెవ్యూ జరుగుతుంది కాబట్టి ఈ సవరణలకొకసారి ఎమిసెంట్ ఎడ్యుకేషనిస్ట్స్, స్టూడెంట్స్, టీచర్స్, లెజిస్లేచర్స్ లతో ఎన్నుకోబడిన ఒక కమిటీ ఏ సంవత్సరాలకొకసారి రెవ్యూ చేసే బాగుంటుంది. ప్రతి సంవత్సరం ఇలా కమిటీలను ఏర్పాటు చేసి రెవ్యూ చేయడం అంటే కష్టమైన పని కనుక ఏ సంవత్సరానికొ సంవత్సరం సవరణ మెంటు రెవ్యూ చేసినదానిని విస్తృతముగా వేసిన కమిటీ ఏ సంవత్సరాలకొకసారి రెవ్యూ చేస్తే బాగుంటుందని ఏ సంవత్సరాలని పెట్టడం జరిగింది. పూల సుబ్బయ్యగారు మూవ్ చేసిన 24వ సవరణకు సంబంధించి సైన్సిమరీ ఎడ్యుకేషన్‌కి సంబంధించిన డెఫినిషన్ వారు చూసి వుంటారు. ఆ తరువాత సెకండరీ ఎడ్యుకేషన్ వస్తుంది. వారిచ్చిన సవరణలో 8వ తరగతినుంచి వొకేషనల్ అండ్ యాప్టిట్యూడ్ స్టడీస్ వుండాలన్నారు. జనరల్ ఎడ్యుకేషన్‌కి బార్ కాకుండా వుండాలి. జనరల్ ఎడ్యుకేషన్‌తో వొకేషనల్ ఎడ్యుకేషన్ వుండాలని వారి ఉద్దేశ్యము. అంతకు ముందే అది పొందుపరచబడివుంది. కాబట్టి ఇది అనవసరం. సబ్ క్లాజ్ 6 ఆఫ్ క్లాజ్ 7 కి అఫిషియల్ ఎమెండ్ మెంట్ పెట్టాము. సైన్సిమరీ ఎడ్యుకేషన్ నుండి తగిన ట్రయినింగ్ ఇచ్చే ఏర్పాటు చేస్తామని కనుక పూల సుబ్బయ్యగారు చెప్పింది దీనిలో ఇమిడివుంది కనుక ఆ ఎమెండ్ మెంట్‌ను విత్‌డ్రా చేసుకొనవలసిందిగా కోరుతున్నాను. 11-00 a.m.

Mr. Deputy Speaker:—The question is:

In sub-clause (1) of clause 7 after the words "provide for the" insert the words "subsistance including food and clothing."

(Pause)

The amendment was negatived.

Mr. Deputy Speaker:—The question is:

In sub-clause (1) (b) of clause 7 after "committee" insert "consisting representatives from eminent Educationists, teachers. students and Legislators,

(Pause)

The amendment was negatived.

Mr. Deputy Speaker :—The qnestion is:

In sub-clause (1) (b) of clause 7 for five years" substitute "every year."

(Pause)

The amendment was negatived.

Mr. Deputy Speaker:—The question is:

"The Education upto 8th standard shall be general shall and thereafter it shall be vocational and aptitudinal".

(Pause)

The amendment was negatived.

Mr. Deputy Speaker:—The question is:

"In sub-clause (2) (a) of clause 7 for "six years". substitute "five years".

The amendment was negatived.

శ్రీ కె. గోవిందరావు :—న్యూట్రిషన్ ప్రోగ్రామ్ గురించి చెప్పారు. హెల్త్ అండ్ న్యూట్రిషన్ కలపటానికి మంత్రిగారు ఒప్పుకున్నారు కాని అది చాలదు. ఇన్ కెక్షన్స్ ఇవ్వడం మొదలైనవి వున్నాయి. మంత్రిగారు అంగీకరించినందుకు సంతోషమే గాని దానిని చిత్త శుద్ధితో అమలు చేయాలి.

శ్రీ బి. వెంకట్రామారెడ్డి :—చిత్త శుద్ధి ఆక్టులో పెట్టటం కష్టం, వారు ఇచ్చిన ఎమెండ్ మెంట్‌ను అంగీకరిస్తున్నాను.

Mr. Deputy Speaker:—It is accepted. The question is:

In sub-clause (2) (a) of clause 7 for the words the "nutrition programme" substitute "health and nutrition programmes."

(Pause)

The amendment was carried.

శ్రీ కె. గోవిందరావు :—ఈ ఎమెండ్‌మెంట్ ఎందుకు అవసరం అంటే సింగిల్ టీచర్ స్కూల్స్ వున్నాయి. ప్రైమరి ఎడ్యుకేషన్‌కు స్పెషల్ ప్రి ప్రైమరి ఎడ్యుకేషన్‌కు స్పెషల్ ట్రయినింగ్ వుండాలి. The Government shall take responsibillty of providing training to the teachers for primary education.

శ్రీ బి. వెంకట్రామారెడ్డి :—గతంలో కేంద్రప్రభుత్వం వారు ప్రిప్రైమరి ఎడ్యుకేషన్‌కు ఎంకరేజ్‌మెంట్ ఇవ్వలేదు. ఇప్పుడు న్యూ ట్రెండ్ కన్పిస్తోంది.

కేంద్రప్రభుత్వం దీనికి సంబంధించి కొన్ని ప్రతిపాదనలు చేస్తారని అశిస్తున్నాము. ప్రిప్రైమరి ఎడ్యుకేషన్‌కు టీచర్స్ ట్రెయినింగ్ ఎలా వుండాలి. ఏమి చేస్తే మంచిది అనేవి నిర్దిష్టమైన ప్రతిపాదనలు ఆక్కడ నుండి వచ్చేంతవరకూ ఈ యాక్టులో పెట్టవలపిన అవసరం లేదు. అలాంటి పరిస్థితి వచ్చి యాక్టులో పెట్టవలసి వస్తే పెట్టుకుంటాము. We will certainly make endeavour to see that there is training for pre-primary education but we will the to wait till a final shape is given. I am not in a position to straight-away take it, though I agree with the spirit of the amendment. So, I want time for inclusion of it at tne appropriate time.

(శ్రీ) పి. సుబ్బయ్య:—మంత్రిగారు ప్రి ప్రైమరి ఎడ్యుకేషన్‌కు సంబంధించి ఇంకా నిర్ధారణ కాలేదని చెప్పారు....

(శ్రీ) బి. వెంకట్రామారెడ్డి:— నిర్ధారణ అయినది. నిన్నటివరకూ ప్రి ప్రైమరి ఎడ్యుకేషన్‌కు ప్రభుత్వ పాలసీ, విరుద్ధంగా, భిన్నంగా వుంది, ఇటీవల శ్రీమతి ఇందిరాగాంధీగారి ఉపన్యాసాలలో, చవాన్‌గారు ఇచ్చిన ఉపన్యాసాలలో ప్రి ప్రైమరి ఎడ్యుకేషన్‌కు అవకాశం ఇవ్వాలి, తగిన ప్రాధాన్యం ఇవ్వాలి అనే మాట అంటున్నారు కాబట్టి వారు నిర్దేశిక సూత్రాలు ఇస్తే వాటి పరికారము మన యాక్టును మళ్లిస్తే బాగుంటుంది కాని ఇప్పుడే యాక్టులో పెడితే మంచిది కాదేమో ననుకుంటున్నాము, ప్రి ప్రైమరి టీచర్స్‌కు ట్రెయినింగు ఇవ్వాలనే ఉద్దేశ్యం మాత్రం ప్రభుత్వానికి వుంది. అందుకు వ్యవధి కావలసి వుంటుంది. అవసరమైనప్పుడు దానిని ఆలోచించవచ్చు, ప్రస్తుతం మాత్రం We shall make endeavour to see that there is training for preprimary education.

(శ్రీ) పి. సుబ్బయ్య:— అవసరం వచ్చినప్పుడు యాక్టులో పెడతామంటే ఎలా? ప్రభుత్వం సిద్ధాంతాన్ని ఒప్పుకున్నప్పుడు ఇప్పుడే యాక్టులో పెడితే ఉప యోగంగా వుంటుంది. ఎప్పుడో ఎమెండ్‌మెంట్ తీసుకురావడం కంటే ఇప్పుడే కాంప్రిహెన్సివ్‌గా వుండటం మంచిది కదా?

(శ్రీ) బి. వెంకట్రామారెడ్డి:— నేషనల్ ఎడ్యుకేషనల్ పాలసీలో అది ఎవాల్వ్ కావలసివుంది. అంతకు ముందు సర్కులేట్ చేసిన దానిలో ఇది లేదు కనుక ప్రపోజ్ చేశాము. దానికి అనుగుణంగా రూపకల్పన చేసే దానికి ఇప్పుడే చేయడం అనవసరమని మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు నా అభి ప్రాయాన్ని అర్థం చేసుకుని తమ ఎమెండ్‌మెంట్ విత్‌డ్రా చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

Sri K. Govinda Rao, Sir;—we are not pressing it.

Mr. Deputy Speaker:— Alright. The amendment was withdrawn.

(శ్రీ పి. సుందరయ్య —వీటిని మనం కొంతకాలం వాయిదా వేసి ఆ తరువాత ఈ బిల్లులను ఆమోదించాలి. ఇది చేయడం ఎలాగూ తప్పదు. ఇప్పుడు ఆమోదించినా, తరువాత ఆమోదించినా ఒకటే. ఈ బిల్లులను యిప్పుడే ఆమోదించాలని నేను కోరుతున్నాను.

11.10 a.m.

Mr. Deputy Speaker:—It will come at the end.

Sri B. Venkatrama Reddy:—Sir, I have moved for it. This may be carried out.

Mr. Deputy Speaker:—No. 28 is not pressed.

(శ్రీ పి. వెంకట్రామ రెడ్డి: అవసరమైతే మరిన్ని సవరణలతో కూడా ఎంతకాలమైనా పట్టుబట్టి ఈ బిల్లును ఆమోదింపజేస్తాం. ఈ బిల్లును ఆమోదించడానికి మేం సిద్ధంగా ఉన్నాం.

(శ్రీ పి. జనార్ధన రెడ్డి —29 ఉపసంహరించుకున్నారు.

(శ్రీ బి. వెంకట్రామ రెడ్డి: —ఒప్పుకోలేదు. 29 I am opposing.

(శ్రీ పి. జనార్ధన రెడ్డి: మీరు సవరణలు ఇవ్వండి. మేం ఆమోదిస్తాం.

Mr. Deputy Speaker:—29 is not pressed.

Sri B. Venkatarama Reddy:—We have already provided for moral education on patriotic aspect. This will become a matter of detail which we can have in the rules. So the Member may withdraw it. It will become redundant. This is a matter of detail which can be incorporated.

Sri Poola Subbaiah:—It is on the lines of Kothari Commission. Since the Minister has accepted that it will be brought in rules and hence I am not pressing.

Mr. Deputy Speaker:—Alright. The amendment was withdrawn.

Mr. Deputy Speaker: The question is;

In sub-clause (3) of clause 7 after item (b), add: -
"(c) proficiency in socially useful productive work."
The amendment was carried.

(శ్రీ పి. సుందరయ్య: — నెక్కండరీ ఎడ్యుకేషన్ కమిషన్ సంబంధించింది. Attainment of prescribed standards..... అది తప్పనిసరిగా వుండాలి. మాతృభాష గాక యితర భాషలు నేర్చుకోవాలి. రెండవది The attainment of prescribed standard of proficiency in Hindi and English, 8వ తరగతి వెుదలుకొని హిందీ, యింగ్లీషులలో నిపుణత సంపాదించాలని పెట్టారనుకోండి, అది జరిగే పని కాదు. దానికి సవరణ తీసుకొచ్చే ది ఎలెక్టివ్ మెంట్ "The attainment of prescribed standard of proficiency in one other language, Indian or foreign at the option of the student." అనేది హిందీ, ఇంగ్లీష అనే పదాలు తీసి "In one other language, Indian or foreign, at the option of the student." అనేది పెట్టాలంటున్నాను. త్రిభాషా సూత్రం అని చెప్పి 8 నుండి మాతృభాష, రీజినల్ భాష గాకుండా — హిందీగాని ఇంగ్లీష గాని విధ్యంతంగా వేసుకోవాలంటున్నారు, అది సాధ్యం అయ్యే పని కాదు

ఎక్కడా అమలు జరగడం లేదు. హిందీ రాష్ట్రాలలో ఎక్కడా రెండవ భాష నేర్చుకోవడం లేదు. ఇంగ్లీషు వెనక్కు పోతున్నది. ఏ రెండవ భాషనో నేర్చుకుంటున్నారు. కాగితం మీద వుంది గాని ఆచరణలో లేదు. మన రాష్ట్రములో హిందీ అని పేరు పెట్టారు గాబట్టి 6వ తరగతి నుండి పెట్టారు. 6, 7, 8, 9, 10 హిందీ అన్నారు. కాని పదియవ తరగతిలో - ఎస్. ఎస్. సి - లో పాసు అయ్యే దానికి 20 మార్కులు వస్తే చాలు ప్రొఫెసెన్సీ సాధిస్తారా? ఈ నాటకం ఎందుకు? హిందీని ఆ రకంగా నిర్బంధం చేయడంలో అర్థం లేదు. అదే రకంగా ఇంగ్లీషు. హిందీ నేర్చుకుంటారా ఇంగ్లీషు నేర్చుకుంటారా అనే ఆప్షన్ వారికి యివ్వండి. అందుచేత మాతృభాషనే గాకుండా ఇండియన్ భాష యింకేదైనా లేకపోతే ఫారిన్ భాష, యీ రెండింటిలో ఏదైనా వుండాలి అని ఆప్షన్ వుండాలి. అది హిందీ లేక ఇంగ్లీషు అని ఎందుకు పెట్టలేదు అంటే మన సరిహద్దు జిల్లాల్లో తమిళం వుంది, ఒరియా వుంది, మహారాష్ట్ర వుంది సరిహద్దులలో వున్నవారు మేము మహారాష్ట్ర నేర్చుకుంటే జాబ్స్ కు అవకాశం వుంటుందనుకుంటే మహారాష్ట్ర నేర్చుకోవచ్చు, తమిళం నేర్చుకుంటామంటే తమిళం నేర్చుకోవచ్చు. హిందీయే నేర్చుకోవాలనే నిర్బంధం వుండకూడదు. ఒరిస్సావారు ఒరియా నేర్చుకుంటామంటే నేర్చుకోవచ్చు, లేదు హిందీ నేర్చుకుంటామంటే నేర్చుకోవచ్చు. ఫారిన్ లాంగ్వేజి అన్నప్పుడు ఇంగ్లీషు కావచ్చు యింకొకటి కావచ్చు. కాని మనకు ఇంగ్లీషు అలవాటు పడింది. ఫారిన్ లాంగ్వేజి అని ఎందుకు పెడుతున్నానంటే వారు పండితులు అవుతారా కాదా అనేది కాదు. అవతల వున్న కళాశాలల్లో ప్రొఫిషియన్సీ చూచుకున్నప్పుడు ఈ రోజు బాగా అభివృద్ధిచెందిన భాషల్లో నేర్చుకంటేతప్ప అది సాధ్యంకాదు.ముందు ముందు తెలుగుభాష అభివృద్ధి అయితే ఇంగ్లీషు అవసరం అయితే నేర్చుకుంటారు లేకపోతే లేదు. దానికోసరకు ఇంగ్లీషు నేర్చుకోడానికి అవకాశం ఉండాలి. అది విద్యార్థికి ఆప్షన్‌వుండాలి. ఏకో కేంద్రప్రభుత్వం మూడుభాషలు నేర్చుకోవాలనే నిర్బంధం పెట్టింది గాబట్టి కాగితాల మీద పెడుతాము ఆచరణలో ఏమైనాసరే అనే పద్ధతి సరైనది కాదు. సెకండరీ ఎడ్యుకేషను అభివృద్ధి చేయాలంటే మూడవ భాష నిర్బంధంగా చెప్పాలనేది అసంభవమైన విషయంగా వుంటుంది. అందుచేత వారికి స్వేచ్ఛ యిస్తే నేర్చుకుంటారు, కాని బలవంతంగా నేర్పడం కష్టం. మాతృ భాష ఉర్దూ వున్నవారు వున్నారనుకోండి, వారు తెలుగువారి మధ్యలో బ్రతుకుతారు, కాబట్టి వారు తెలుగు కూడా నేర్చుకోవాలి. అందుచేత మైనార్టీస్ వారి మాతృ భాష, రీజియన్ భాష, యింగ్లీషు, హిందీ, యీ రకంగా వాలుగు భాషలు నేర్పించి మీరు చేయగలిగింది ఏమీ లేదు. అందుచేత ఆ సూత్రాన్ని మార్చకపోతే విద్యా విధానం అభివృద్ధి చెందదు. కొంత మందికి వుద్యోగాలు వచ్చినప్పుడు ఎక్కడికి పోతే అక్కడి భాష నేర్చుకుంటారు, ఆ పద్ధతి వుండాలి. అంతేగాని ఆల్ ఇండియా లెవలులో చెప్పారు, మనస్సులో ఏమీ వున్నప్పటికీ, అంగీకరించడానికి లేదు అంటే యిక చెప్పేది ఏమీ లేదు. అందుకని ఎడ్యుకేషను విధానం అనేది రాష్ట్రాలలో అక్కడ వున్న పరిస్థితులకు అనుగుణంగా వుండాలి

తప్ప దానిని కంకరెంటు సబ్జక్టు చేసి ఢిల్లీ నుండి ఏది నెత్తి మీద మొత్తితే అది అమలు జరిపేదే మా పద్ధతి అంటే మేము దానికి పూర్తిగా వ్యతిరేకం. ఈరోజు ఢిల్లీ రాజ్యం క్రింద వున్నాం గాబట్టి మేము తప్పకుండా చేస్తాం, మీరునేర్చుకోండి నేర్చుకోకపోండి అంటే విద్యార్థులకు వదిలిపెడుతాము. మంత్రిగారి మీద ఆధార పడకుండా ఇందిరాగాంధీగారి మీద ఆధారపడకుండా హిందీ భాష మాట్లాడే ప్రజల మీద నమ్మకం వుంది. మీరు ఏమి చెప్పినా వారు రెండో భాష నేర్చుకోరు, యింగ్లీషు కూడా నేర్చుకోవద్దు అని చెబుతారు. ఎప్పుడైతే యింగ్లీషును నేర్చుకోవద్దు అని నెట్టివేస్తారో వారు హిందీని దేశమంతా నిర్బంధం చేయాలంటారు. హిందీలో మీరు అందరు చదువాలని చెబితే ఎవరు ఒప్పుకోరు, విద్యామంత్రిగారు మీ బిడ్డలు హిందీలోనే నేర్చుకోవాలంటే ఆయన కూడ ఊరుగుబాటు చేస్తాడు. అందువల్ల మన తెలుగు భాష భవిష్యత్తు ఏమిటీ అంటే — హిందీ భాషాభిమానులు వారి పాంతాల్లో యింగ్లీషును తరిమి వేసి ఏ యితర భాష నేర్చుకోకుండా హిందీని మన నెత్తిన రుద్దడానికి పూనుకున్నప్పుడు మన ప్రజలలో తిరుగుబాటు వచ్చి మన తెలుగు భాషకు ప్రాముఖ్యం వస్తుంది తప్ప యీ లోపల రాదు. ఆ దుర్గతి పట్టకముందే మన విద్యావేత్తలు మన మంత్రులు ఆలోచించాలి. త్రిభాషా సూత్రాన్ని తమిళనాడులో వ్యతిరేకిస్తున్నారు రెండే భాషలు, తమిళం, యింగ్లీషు అని చెబుతారు. హిందీ స్వేచ్ఛగా నేర్చుకుంటే నేర్చుకోండి మేము నిర్బంధం చేయము అన్నారు. మన రాష్ట్రములో అలాగే చేయాలి. అందుచేత అనవసరమైనటువంటి నిర్బంధాలు రుద్ది ఆ భాషలు పెట్టుకోకుండా విద్యార్థి ఆప్షన్‌కు వదిలి నేర్చుకునే విధంగా వుండాలని మా సవరణ.

11-20 a. m. శ్రీ కె. గోవిందరావు:—జనరల్‌గా మేము త్రి భాషా సూత్రాన్ని అంగీకరిస్తున్నాము. అదే సమయంలో మన భారత దేశానికి తప్పకుండా ఒక లింక్ లాంగ్వేజి ఎవాల్వు చేయడానికి అవసరమైన స్పీడ్ స్టెప్పు తీసుకోవలసిన అవసరం ఉందని వేరే చెప్పనక్కరలేదు. అందుచేత త్రి భాషా సూత్రం అనేది ఎల్లకాలం ఇదే పద్ధతిలో ఉండాలనే దానికన్నా బలవంతంగా రుద్దడం అనే పద్ధతి వదలి వేయాలి. ఒక మదర్ లాంగ్వేజి ఉండాలి. రెండవది మన భారతదేశంలోని ఏదో ఒక లాంగ్వేజి లింక్ లాంగ్వేజిగా ఉంటుంది. ఇంగ్లీషు లాంగ్వేజిని మనం వెంటనే వదలలేకపోతున్నాము కనుక ట్రాన్సిటరీ ఫేజ్‌లో దానిని నెమ్మదిగా వదలాలనే సమస్య తప్ప ఇంకొకటి లేదు. దీనిపైన తప్పకుండా స్ట్రెస్ తగ్గించాలి. తమిళనాడులో ఏదో చేస్తే అది ఇక్కడ చేయాలనేటటువంటి అవసరం లేదు. వారు హిందీ, ఇంగ్లీషు చదువుకోనంత మాత్రాన, రెండవ భాష నేర్చుకోనంత మాత్రాన మనం కూడా అదేవిధంగా ఇక్కడ చేయాలనేటటువంటి సమస్య కన్నా మన భారతదేశం మొత్తంమీద ఉన్నటువంటి పరిస్థితులను దృష్టితో ఉంచుకొని ఆలోచించవలసి ఉంటుంది. ఉదాహరణకు సోవియట్ యూనియన్‌ను తీసుకోండి. వారికి టూటానమస్ రిపబ్లిక్స్‌లో ఉన్నటువంటి వారి సొంత లాంగ్వేజి ఒకటి, దానితోబాటు దేశం మొత్తం పైన ఒక లాంగ్వేజి. ఈ రకంగా ఒక పద్ధతి పెట్టుకోకపోతే లాభం లేదు. మనం ఇంగ్లీషు వ్యామోహంలో పడిపోతున్నాము. ఇప్పటికీ ఆ పిచ్చి వదలడం లేదు. రోజురోజుకు కొత్త ఇంగ్లీషు మీడియం

స్కూల్సుకు మనం పర్మిషన్సు ఇవ్వడం, అవి కర్మిమంగా పెరగడం జరుగుతున్నది, ఏదో కొంతకాలంపాటు అది ఉండే విధానంగా ఉండాలి కాని అది కంపల్సన్ ఉండకూడదని నేను ఒప్పుకుంటాను. కాని ఈ త్రిభాషా సూత్రం అనేది ఒక కంపరరీ ఫేజ్‌గా — ఒక మదర్ లాంగ్వేజి, ఒక లింకు లాంగ్వేజి, ఒక కామన్ లాంగ్వేజి ఉండాలి. కనీసం చాలా మోజారిటీ అయినా మన దేశానికి ఒక లాంగ్వేజి ఉందని చెప్పుకోవడానికి అవకాశం ఉండే విధంగా చేయాలని మనవి చేస్తున్నాను.

(శ్రీ ఎం. ఓంకార్:—మా అమెండుమెంటు గురించి మా వాయకులైన (శ్రీ సుందరయ్యగారు వివరంగా చెప్పారు. భారతదేశంలో ఈవాడు ఉన్న పరిస్థితులలో రాజ్యాంగచట్టంలో భారతదేశంలో అన్ని భాషలు సమాన హోదా కలిగి ఉన్నాయి. లింకు భాష భవిష్యత్తులో ఏది ఏర్పడుతుందనేది ఆ పరిణామ కర్మంలో రావాలి తప్ప కేంద్ర ప్రభుత్వం తనకున్నటువంటి మెజారిటితోటో లేకపోతే తనకి న్నటువంటి పర్మిక్యేక అవగాహనతోటో బలవంతంగా రుద్దితే అది లింకు భాష కాదు కదా. అది విచ్ఛిన్నానికే దారితీస్తుంది. వివిధ జాతుల సమైక్యతకు కాని వివిధ భాషల అభివృద్ధికి కాని ఇది తోడ్పడదు. అందుచేత ఈనాడు వాస్తవంగా అమలులో ఉన్న పరిస్థితులు ఏమిటో వాటిని చూసి మేము అమెండుమెంట్సు సూచించాము. మాతృభాష ప్రధానంగా నేర్పండి. తరువాత భారత దేశంలోని తమకు ఇష్టమైనటువంటి భాష రెండవ భాష. అది తమిళం కావచ్చు, ఒరియా కావచ్చు, హిందీ కావచ్చు, మరే భాష అయినా కావచ్చు. ఆ తరువాత విదేశీ భాష-ఇంగ్లీషు కానియ్యండి, రష్యన్ భాషే కానీయండి, ఫ్రెంచి భాషే కానీయండి. ఏదైనా కాని ఆ రకంగా విద్యార్థుల యొక్క అప్షనుకు వదలి పెట్టాలి. దీనివల్ల విద్యార్థి యొక్క యాటిట్యూడ్‌కు తగినటువంటి లాంగ్వేజి తీసుకొని అతని వృత్తికి తగినట్లు తాను పురోగమించడానికి వీలుంటుంది. రెండవవైపు భారత దేశంలో ఉన్నటువంటి అన్ని మాతృభాషలు సమానమైన హోదా కలిగి ఉంటాయి. లింకు భాషగా ఏది వృద్ధి చెందుతుందనేది భవిష్యత్ పరిణామం మీద ఆధారపడి ఉంటుంది కాని ఈ రకంగా బలవంతంగా రుద్దడం మంచిది కాదు. త్రి భాషా సూత్రం అనేది భిన్నజాతుల మధ్య చీలికలు, విచ్ఛిన్నతలకు దారి తీసే విధంగా అది పరిణామం చెందుతున్నది. దీనిని అమలు జరుపుతున్న పద్ధతి చాలా హానికరంగా ఉంటుందనే విషయం గురించి సుందరయ్యగారు చెప్పారు. దాని దృష్ట్యా మా అమెండుమెంటు సక్రమమైనదని మేము భావిస్తున్నాము.

(శ్రీ బి. వెంకటాస్వామిరెడ్డి:—అధ్యక్షా, గౌరవసభ్యులు (శ్రీ గోవిందరావు గారు చెప్పిన దానిలో పాక్షికంగా నేను ఏకభవిస్తున్నాను కాని (శ్రీ సుందరయ్య గారు, ఓంకార్ గారు చెప్పినటువంటి అభిప్రాయంతో నేను అంగీకరించకపోతున్నందుకు విచారిస్తున్నాను. ఈ నాడు మన దేశంలో ఉన్నటువంటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకుంటే మనకు ఇంగ్లీషు ఫరాయి భాష అయినా ఆనాడిగా ఇంగ్లీషు భాషతో మనం అలవాటు పడిపోవడం జరిగిపోయింది. అయితే మన దేశానికి

సంబంధించినటువంటి ఏ ఒక్క భాషతో అయినా ఇతర రాష్ట్రాల వారితోమనం మాట్లాడే పరిస్థితి రావాలి. అది లింకు లాంగ్వేజిగా ఉండాలి. అంటే అది దేశంలో ఉన్నటువంటి అత్యధిక సంఖ్యాకులు మాట్లాడుతున్నటువంటి హిందీని మనం నేర్చుకునే అవకాశం ఉండాలి. పరిస్థితుల దృష్ట్యా ఎలాగైతే మనం అంతా ఇంగ్లీషు నేర్చుకున్నామో అదేరకంగా హిందీని కూడా నేర్చుకునే అవకాశం ఉండాలి. హిందీ నేర్చుకోకపోతే ముఖ్యంగా ఉత్తర హిందూ దేశంతో సాంప్రదాయంగా వచ్చేటటువంటి ఇంటర్ స్టేట్ మొబిలిటికి అవకాశం లేకుండా పోతుంది. కనుక హిందీ నేర్చుకోవడం తప్పకుండా అవసరమని నిర్ణయం భావించింది. ఈనాడు మనం ఉద్దన్నా, కాదన్నా ఇంగ్లీషుకు ప్రాముఖ్యత ఉంది, దురదృష్టవశాత్తు మనం పరాయి పాలనలో ఉన్నప్పుడు మనం ఇంగ్లీషు నేర్చుకోవడం జరిగింది. ఇంగ్లీషుకు ప్రాముఖ్యత తగ్గే అవకాశం, హిందీకి పెరిగే అవకాశం వచ్చే వరకు ఈ త్రి భాషా సూత్రం అనేటటువంటిది ప్రస్తుత పరిస్థితులకు తప్పనిసరి అనే ఉద్దేశ్యం ఉంది. కనుక గౌరవసభ్యులు ఇచ్చినటువంటి అమెండుమెంట్సుతో నేను ఏకీభవించలేకపోరున్నందుకు విచారిస్తున్నాను.

Mr. Speaker:— The question is:

For item (ii) of sub-clause (4) (B) of clause 7 substitute the following:—

"the attainment of prescribed standard of proficiency in one other language, Indian or foreign at the option of the student."

Sri P. Sundarayya pressed for a division. The House divided thus: Ayes: 4. Noes: 38. Neutrals. Nil.

The amendment was negatived.

(శ్రీ పి. సుందరయ్య :—క్లాజు 7, సబ్ క్లాజు 7, ఐటం 7, 4లో చూడండి. " (iv) the study of social science with special reference to history, Geography and civics so as to achieve the minimum necessary knowledge by the pupil in regard to his State, country and the world." ఈ 6 సబ్జక్ట్సులో 3, 4, 6 మెజారిటీ సబ్జక్ట్సు క్రింద పెట్టారు. వీటిలో పార్షియన్స్ వచ్చి మార్కులు వస్తే పాస్ అయినట్లు చేయడం జరుగుతున్నది. నా సవరణ ఏమిటంటే 3, 4 ఐన తరువాత ఎక్స్‌ప్లనేషను ఇమ్మని అంటున్నాను. If any student qualifies with 50% or more of the marks, in any two or more of the six subjects mentioned in sub-clause (4) (b) iii and iv, he shall be entitled to receive the school leaving certificate and shall have eligibility to pursue higher education in these two or more subjects." ఇది ఇక్కడ పెట్టమని అంటున్నాను. 6 సబ్జక్టులలో మినిమమ్ క్వాలిఫికేషనుతో పాస్ అయితే చాలా బాగుంటుందని అన్నారు. కాని 6 సబ్జక్ట్సులో నేను పాస్ కాలేకపోవచ్చు. మన విద్యా వేత్తలు చెప్పే వద్దతిని బట్టి అక్కడున్నటువంటి పరిస్థితులను బట్టి 6 సబ్జక్ట్సు నేను పాస్ కాలేను,

అందుచేత 2, 3, సబ్జక్టు 50% పైగా మార్కులు వచ్చి పాస్ అయి మిగిలిన వాటిలో నాకు తక్కువ మార్కులు వచ్చి ఫెయిల్ అయినా ఈ రెండిటినిబట్టి నేను పాస్ అయ్యాను కనక ఈ రెండు సబ్జక్టులో హయర్ కోర్సులకు వెళ్ళడానికి, ఆ రెండు సబ్జక్టులకు సంబంధించి అడ్డానికి అభ్యంతరం ఉండ కూడదు. రెండు సబ్జక్టులలో పాస్ అయినా అతను హైకోర్టుకి వెళ్ళేదానికి అభ్యం తరం ఉండకూడదు. రెండు కాకపోతే మూడుసబ్జెక్టు పెట్టండి. అంతేగాని 6 సబ్జెక్టులు పాస్ కావాలి అనడం అవసరం లేదు. కొంతమందికి లెక్కలు అంటే బాగా ఇష్టము ఉంటుంది. కొంతమందికి చరిత్ర అంటే బాగా ఇష్టము. అటువంటప్పుడు అన్ని సబ్జెక్టులు పాస్ కావాలి అనడం అర్థం లేదు. ఇతర దేశాలలో ఈ పద్ధతి ఉంది. ఆంధ్రప్రదేశ్‌కి కూడా ఈ పద్ధతి మంచిది. ప్రతి సంవత్సరము ఒకో పరీక్ష ఇప్పటికే పరీక్ష పేపర్లకి దిద్దేవాళ్ళకి డబ్బు ఇచ్చుకోలేక పోతున్నాము అని కూడా మంత్రిగారు అన్నారు. అందుచేత రెండింటిలో అయినా బాగా చదువుకుంటే ఉపయోగపడేట్లు ఉంటుంది. దీని ఒక ఇంపార్టెంటు ఎడ్యుకేషను రిఫారమ్‌గా దీనిని మీరు అంగీకరించాలని కోరుతున్నాను.

(శ్రీ బి. వెంకట్రామరెడ్డి :— అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినటువంటి సూచనలతో ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులు దృష్ట్యా నేను ఏకీభవించలేక పోతున్నాను. అల్టిమేటుగా ఫైనలు ఎగ్జామినేషను ఉండాలి అనే భావన నేను అంగీకరించక పోయినా కోర్సు అయిపోగానే అది ఆ తరగతి అయిపోయినట్లే అని భావించాలి అనే ఉద్దేశం నాకు ఉన్నా ఇప్పుడు సుందరయ్యగారు చెప్పిన ఎమెండుమెంటు ఒప్పుకోవడం అంటే it will be a matter of putting the cart before the horse. 11-30 a. m.

Mr. Deputy Sperker :— The question is that.

Add the following explanation after time (iv) of sub-clause (4) (b) of clause 7 :

Explanation : If any student qualifies with 50% or more of the marks, in any two or more of the six subjects mentioned in sub-clause (4) (b) iii and iv, he shall be entitled to receive the school leaving certificate and shall have eligibility to pursue higher education in those two or more subjects."

The amendment was negatived.

Sri B. Venkatrama Reddy :— Sir, I request the Members to withdraw the amendment as this was already taken up.

(Pause)

Mr. Deputy Speaker :— The question is :

"In item (v) of sub-clause (4) (b) of clause 7 for "work experience" substitute "Socially useful productive work".

(pause)

The Amendment was negatived.

(శ్రీ) వి. శోభనాద్రీశ్వరరావు :—అధ్యక్షా, ఇప్పుడు మేము దీంట్లో మన భారత రాజ్యాంగం గురించి అందులో పౌరులయొక్క ప్రాథమిక హక్కులు ఆదేశిక సూత్రాలు ఈ దేశం యొక్క పునర్నిర్మాణంలో పౌరులు సహించవలసినటువంటి కనీసమైనటువంటి కర్తవ్యం గురించి ఒక ఎలిమెంటరీ నాలెడ్జి కన్నెప్పు ప్రతి విద్యార్థికి, ప్రతి యువకుడికి, కాబోయే ప్రతి భావిభారత పౌరుడికి అంద చేయాలనే ఉద్దేశముతో ఈ ఎమెండుమెంటువి మేము ప్రతిపాదిస్తున్నాము. ఎందుకంటే ఈ రోజు చాల సందర్భాలలో మన దేశంలో జరుగుతున్నటువంటి బాధాకరమైనటువంటి పరిణామాలలో మన దేశం ఇప్పుడు ఉన్నటువంటి దయనీయమైనటువంటి స్థితికి నాఉద్దేశంలో ఒక ప్రధానమైనటువంటి కారణాలలో ఈ అవగాహన లేకపోవడం కూడా ఒకటి అని చెప్పి మేము భావిస్తున్నాము. అందువల్ల మంత్రిగారు దయచేసి దీనిని అంగీకరించమని కోరుతున్నాను.

(శ్రీ) బి. వెంకట్రామరెడ్డి :—అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఈ సబ్జెక్టు అన్ని ఉండడం అనేది మంచిది అని అంగీకరిస్తూ, వీటి అన్నిటికి వీలుగా మేము సివిక్సు అనే సబ్జెక్టు పెట్టాము కాబట్టి దాంట్లో వీరు చెప్పిన సబ్జెక్టు మొత్తము ఉన్నాయి కాబట్టి ఇప్పుడు ఈ ఎమెండుమెంటు అవసరము లేదు అని మనవిచేస్తున్నాను. ఆ కోర్సు గమనించి అది సరిపోదు అని వారు చెప్పినట్లయితే తరువాత దానిని చేయడానికి సిద్ధముగా ఉన్నాము అని మనవిచేస్తూ ఈ ఎమెండుమెంటుని ప్రెస్ చేయవద్దని కోరుతున్నాను.

(శ్రీ) వి. శోభనాద్రీశ్వరరావు :—ఫిరో నాలెడ్జి అవసరం లేకపోయినా బేసిక్ నాలెడ్జి అయినా ఉండేట్లుగా చేయమని కోరుతున్నాను. నేను ఈ ఎమెండుమెంటు ప్రెస్ చేయడంలేదు.

Mr. Deputy Speaker:—The question is :

"Add the following as (vii) item of sub-clause (4) (b) of clause 7:

"Elementary knowledge of constitution of India Fundamental rights, directive principles and primary duty of a citizen towards National Reconstruction."

(Pause)

The Amendment was negatived.

(శ్రీ) బి. వెంకట్రామరెడ్డి :—ట్రయినింగు అనేటటువంటిది సెకండరీ ఎడ్యుకేషనులో వీలు ఉండదు కాబట్టి దీనిలో అండ్ ట్రయినింగు అనేది ఒమిట్ చేసి మిగతాది ఉంచితే మంచిదని మనవిచేస్తున్నాను. But so far as this amendment is concerned, we are partly agreeing.

(శ్రీ) పి. జనార్ధనరెడ్డి :—అసలు ట్రయినింగు ముఖ్యము. మంత్రిగారు దీని కంటెంటుతో ఏకీభవించారు. కాని ట్రయినింగు లేకుండా వైట్ కాలర్ క్లర్కుని ఉత్పత్తి చేస్తున్నాము.

(శ్రీ) బి. వెంకట్రామరెడ్డి :—ట్రయినింగు అనేది ఏర్పాటుచేయాలి అంటే అక్కడ లాండు ఉండాలి. అగ్రికల్చరల్ ఎక్విప్‌మెంటు ఉండాలి, అందుచేత శోభనాద్రీశ్వరరావు గారు అన్నట్లు వెంకన్నకి వెయ్యిలో దీనికి బేసిక్ నాలెడ్జి.

ఇచ్చిన తరువాత ట్రయినింగు వేరే ఏర్పాటు చేయవచ్చును. బేసిక్ నాలెడ్జి అనేదాంట్లోనే ట్రయినింగు కూడా ఇంప్లయి అవుతుంది కాబట్టి అండ్ ట్రయినింగు అనేది ఒమిట్ చేయమని కోరుతున్నాను.

(శ్రీ) వి. శోభనాద్రీశ్వరరావు :—అక్కడ స్వంత భూమి లేకపోయినప్పటికి ఆ స్కూలులో ఉన్న ఉపాధ్యాయులు ఈ విద్యార్థులకు ఈ విషయంలో చెప్పే పుడు గ్రామాలలో మామూలుగా రైతులు భూములు ఈ ఫేర్జిలైజరు వారు డిమాన్ స్ట్రేషను కొరకు అడుగుతున్నట్లు దీనికి గూడా ఉపయోగించుకోవచ్చును. రైతు విల్ఫుల్‌గా ముందుకు వస్తున్నాడు. స్కూలు తరపున విద్యార్థులకు 11-40a. m. శిక్షణ ఇవ్వడంకోసం వారు ముందుకు వచ్చినప్పుడు—ఎక్కువమంది సహకరిస్తారు. కాబట్టి కనీసం కంపల్సరీగా కాకపోయినా అబ్లిగేటరీగా అయినా చేస్తే బాగుంటుంది మంత్రి ఆలోచించాలి.

(శ్రీ) ఎన్.ఎన్.ఎన్. రెడ్డి :— మనదేశంలో ఐ.టి.ఐ.లకు ఉన్న ప్రాధాన్యత మంత్రి చాలావరకు అంగీకరించారు. ఐ టి ఐలలో, పాలీటెక్నిక్‌లలో ఎలా ట్రైనింగు ఇస్తున్నామో అలాగే వ్యవసాయ విద్య నేర్చుకునేవారికి కూడా ఎగ్రి కల్చరల్ ఫారమ్స్‌కు పంపించి ట్రైనింగ్ ఇస్తే బాగుంటుంది. వారికి ట్రైనింగ్ ఉండడం చాలా అవసరం. కాబట్టి అమెండ్‌మెంటు అంగీకరించాలి.

(శ్రీ) కె. గోవిందరావు :— మనం చెప్పేట్టువంటి చదువువల్ల వ్యవసాయ కుటుంబాల నుంచి వచ్చిన పిల్లలకు అసలు వ్యవసాయం రాకుండా పోతున్నది. వారికి తరువాత ఉద్యోగం ఇవ్వలేకపోతే వ్యవసాయమన్నా కనీసం చేసుకోలేని పరిస్థితిలో పడుతున్నారు. రోజు రోజు అభివృద్ధి చెందుతున్న దేశాలలో వ్యవసాయం ముఖ్యమైనది. పట్టణాలలో భూమి దొరకడానికి అవకాశాలు లేక పోవచ్చు: కానీ గ్రామాలలో పెద్ద పరికరాలు అవసరం లేకుండా వారికి ట్రైనింగ్ ఇవ్వించడానికి అవకాశం ఉంది. దానికి కూడా అంగీకరించాలి. That is the anomoly.

Sri B. Venkatarama Reddy :—Sir, according to us "knowledge" implies both theoretical as well as practical. Therefore imparting of knowledge on basic agricultural science and irrigation methods కావలసినటువంటి, సూత్రపూర్వకంగా ఉన్నటువంటి, ముఖ్యమైన పదము చేయాలి. వాటికి గైడు లైన్సు రూల్సులో పెడతాము. "Imparting knowledge in basic agricultural science and irrigation methods" అనే మాట పెడితే చాలు. అండ్ ట్రైనింగ్ అని పెట్టమని ఇన్‌సిస్టు చేయవద్దని కోరుతున్నాను. ఇంప్లూడింగ్ ట్రయినింగ్ అన్నది కాక మిగతా దానికి నేను అంగీకరిస్తున్నాను.

Mr. Deputy Speaker:—Amendment No. 35 is before the House.

The question is that "Add the following as item (vii) in sub-clause (4) (b) of clause 7.

"Impart knowledge in basic agriculture science and irrigation"

Motion was adopted and the amendment was carried.

(శ్రీ కె గోవిందరావు :— ఇది చాలా ముఖ్యమైన ఎమెండ్ మెంట్. మన విద్యావిధానంలో అనేకమైన మార్పులు వస్తున్న సందర్భంలో రిసర్చి అనేది పర్మినెంటుగా చేయవలసిన అవసరం ఉంది. ఎన్.సి ఆర్.టి. ఉన్నది. ఆ సంస్థ కొన్ని పరిశోధనలు చేస్తున్నది. కానీ ఆటానమస్ కాదు. దానిని ఆటానమస్ చేసి, మరికొందరు నిష్ణాతులను పెట్టి చేయాలి. ఎన్.సి.ఆర్.టి. ఇప్పుడు చేస్తున్నది ఏమిటో ఎవరికి తెలియడం లేదు. ఇక్కడ పరిశోధనలు నిరంతరం జరగాలి. అవి రెగ్యులర్‌గా జరగాలి. దానితో పాటు దాని పరిశోధనా ఫలితాలను డెసిమినేట్ చేయవలసిన అవసరం కూడా ఉన్నది. మంత్రి ఈ ఎమెండ్ మెంట్ అంగీకరించాలి)

(శ్రీ బి. వెంకట రామిరెడ్డి :— ఎన్.సి.ఆర్.టి. మనకు ఉన్నది. ప్రజా ప్రభుత్వము ప్రజల ధ్యేయమునకు అనుగుణంగా ఉండే విధంగా విద్యావిధానం రూపొందించవలసిన అవసరం ఉన్నది దానికి తగిన పద్ధతిలో రిసర్చ్ చేయడం కోసం, వీలయినంగా ట్రైనింగ్ ఇవ్వాలి అనేదానికి ఈ రిసర్చి పెట్టడం జరిగింది. దానిని ఆటానమస్ చేయాలంటే దానికి ఉన్న ప్రాబ్లామ్స్, డిఫికల్టీస్ చాలా ఉన్నాయి. డిపార్టుమెంటల్ కోపరేషన్, కోఆర్డినేషన్ వారికి కావాలి, డిసెమినేషన్ క్రింది లెవెల్ వరకుకూడా పోవాలనే దానితో నేను ఏకీభవిస్తున్నాను. అందుకు చర్యలు తీసుకుంటాము కాబట్టి ఈ ఎమెండ్ మెంటు అనవసరం.

(శ్రీ కె. గోవిందరావు :— దానిని ఆటానమస్ బాడీగా పెట్టడానికి ఇబ్బందులు ఏమీ ఉండవు. చేస్తామంటే బాగుంటుంది, వారి అభిప్రాయం మార్చుకోవాలని కోరుతున్నాను.

(శ్రీ బి. వెంకటరామిరెడ్డి :— ఆటానమస్‌గా లేకుండా ఉంటేనే బాగా రిసర్చి జరుగుతుంది. కాబట్టి వారు తమ అభిప్రాయం మార్చుకొని ఈ ఎమెండ్ మెంటు ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

Mr. Deputy Speaker :— Now, the Amendment No: 36 is before the House. The question is that..

"Add the following at the end of clause 7.

The Government may, by notification, establish a research body to be called "The State Council of Education Resarch and Training" which shall function as an autonomons body to take research in various fields of school education and dissminate the results to the teachers at all levelsi"

(Pause)

The amendment was negatived.

(శ్రీ పి. సుందరయ్య:—సబ్ క్లాజు 4 లో మునిసిపల్ కౌన్సిల్స్ అని పెట్టవలసిన అవసరం లేదు. అనవసరంగా నెంబర్లు ఇచ్చి గందరగోళం చేశారు. ప్రభుత్వ ఎమెండ్ మెంట్ సబ్ క్లాజు 18 కు ఉన్నది ఏమంటే—ఇప్పుడున్న అధికారాలను మార్చివేయడానికి ఉద్దేశించారు.

Mr. Deputy Speaker:—Now Clause No. 7 is before the house. The question is that;

"Clause 7 as amended do stand part of the Bill"

The motion was adopted and Clause 7 as amended was added to the Bill.

.....

Clause 8

Sri B. Venkatrama Reddy:—Sir, they are accepting 17 & 19 and 18 కి వారు అర్థంతం పెడుతున్నారు.

(శ్రీ పి. సుందరయ్య:—హైదరాబాద్ కార్పొరేషన్ వచ్చినప్పటి నుంచి మున్సిపల్ కార్పొరేషన్ అని పెట్టాలని, మున్సిపల్ కౌన్సిల్ వచ్చినప్పటి నుంచి వాటిని చేర్చడానికి—అవన్నీ కాన్సిక్వెన్షియల్ అమెండ్ మెంట్స్ అని పెడితే—సైము కలిసి వస్తుంది. ప్రభుత్వానికి ఒక సబ్ స్టాన్షివ్ అమెండ్ మెంట్‌గా "Every panchayat shall be responsible to establish and maintain primary schools in the area within its jurisdiction and in particular shall undertake management of Government and taken over aided primary and upper primary schools. ....." అది మీ బిల్లులో ఉంది. గవర్నమెంట్ అమెండ్ మెంట్‌లో ఏమని ఉందంటే "Every Panchayat Samithi shall be responsible to establish and maintain primary school in the areas within the jurisdication and shall undertake the management and take over aided primary and upper primary schools as deemed necessary". అని ఉంది, కాని ఇప్పుడు ఏమంటున్నారంటే అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌ను పంచాయతి సమితి నడపవలసిన అవసరం లేదు వాటిని జిల్లా పరిషత్తుకు ఇస్తామంటున్నారు ప్రైమరీ క్లాసెస్‌లో లోయర్ ప్రైమరీ అండ్ అప్పర్ ప్రైమరీ క్లాసెస్ అని రెండు స్టేజెస్ ఉన్నాయి. ఇప్పుడు పంచాయతి సమితి క్రింద ప్రైమరీ స్కూల్స్ నడుపుతున్నారు. వాటిని సవ్యంగా నడుపుతున్నారా, ఉద్యోగస్థుల, బి.డి.ఓ. ల దయా దాక్షిణ్యాలమీద నడుస్తున్నాయా అనే సంగతి అటు పెట్టండి. పంచాయతి సమితుల క్రింద ఉన్న ప్రైమరీ మరియు అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌ను గవర్నమెంట్ సెక్రటరీ చేసి వాళ్ళకు హోండోవర్ చేసి ఎఫిషియంట్‌గా పని చేయించవచ్చునని మేడ అనలు అయిడియా. కాని ఆ అయిడియానుంచి అప్పర్ ప్రైమరీ స్కూల్సును మినహాయించడం అనేది చాలా పొరపాటు అంటే పంచాయతి సమితి పాత్రను శంకిస్తున్నారు. పంచాయతి సమితులు పనికిరాకపోతే వాటిని తీసి పారవేయండి. జాయింట్ సెలక్టు కమిటీకి వెళ్ళిన తరవాత బిల్లు అడ్వాన్స్ అయింది. 1974లో పెట్టిన బిల్లులో జిల్లా పరిషత్తులకు తప్ప పంచాయతి సమితులకుగాని, మునిసిపాలిటీలకుగాని ప్రత్యేక అధికారాలు ఏమీ లేవు. ప్రైమరీ ఎడ్యుకేషన్ విషయంలోకూడా పంచాయతి సమితికి ఏమీ లేదు. అది కేవలం జిల్లా పరిషత్తుకు అని పెట్టారు. కాని ఇప్పుడు పంచాయతి సమితి ప్రైమరీ ఎడ్యుకేషన్‌కు రెస్పాన్సిబుల్ అని బిల్లులో పెట్టారు సెక్టివర్ ప్రైమరీ స్కూల్స్ మాత్రం పంచాయతీలకు అప్పజెప్పుతాం, మిగిలినవి చేయకూడదని చెప్పారు. దానితోపాటు 'యాజ్ డీమ్డ్ నెసరీ' అని పెట్టారు,

11-50 a. m.

ప్రైమరి ఎయిడెడ్ స్కూల్స్ 4 సంవత్సరాలు..6 నుంచి 10వరకు ఉన్నవాటిని అన్నింటిని ఇవ్వాలని లేదు. "డీమ్డ్ నెససరి" అంటే గవర్నమెంటు ఇవ్వటం వచ్చిన వాటిని మాత్రం ఇవ్వాలి ఏజెన్సీ ఏమిటి? మీరు టేక్ ఓవర్ చేసిన తరువాత పంచయతి సమితి నడపకుండా, లోకల్ అథారిటీ నడపకుండా గవర్నమెంటు ఎవరికి ఇస్తుంది? అందువల్ల 'డీమ్డ్ నెససరీ' అని పెట్టి ప్రభుత్వం చర్య తీసుకోవడం అప్పర్ ప్రైమరీ స్కూల్సును మినహాయించడం సవ్యంకాదు, అందువల్ల మొట్టమొదట ఉన్నట్టుగానే ఉంచే కొంతవరకు బాగుంటుంది. అందువల్ల సవరణను విరమించుకోవాలని నా విజ్ఞప్తి. ఇకపోతే మన ప్రజా సంస్థలు దండుగ మారి సంస్థలు పని చేయవు. వాటికి అధికారం వుండకూడదు అనుకుంటే వాటిని రద్దు చేయండి. కాని ఒక ప్రక్క పంచాయతీ రాజ్ ఉండాలి. అధికార వికేంద్రీకరణ జరగాలని చెబుతూనే దానికి అవకాశం లేకుండా చేసి కేవలం ప్రభుత్వోద్యోగుల మీద ఆధారపడే ప్రజాతంత్రం మంచిదికాదు. వాటిలో అన్యాయాలు జరిగితే చెకప్ చేయడానికి ఎడ్యుకేషన్ డిపార్టుమెంటులో కమిటీలు పెట్టమన్నాం. పరిషత్తుల వారితో, ఉపాధ్యాయులతో కూడిన కమిటీలు పెట్టమన్నాం, దానికి రూల్స్ చేస్తామన్నారు. ఆక్టులో ప్రొవిజన్ పెట్టండి. ఎడ్యుకేషన్ విషయంలో పంచాయతి సమితులు సరిగా పనిచేయకపోతే వాటిని తనిఖీ చేసే అధికారం తీసుకోవచ్చు, కాని సమితులకు నడిపే బాధ్యత లేదు. జిల్లా పరిషత్తుగాని, ప్రభుత్వంగాని తీసుకొంటుంది అంటే ఇది ప్రజాతంత్ర మంత్రాలకు విరుద్ధం, వికేంద్రీకరణ సూత్రానికి విరుద్ధం అందువల్ల ఉన్నది ఉన్నట్టుగానే ఉంచితే కొంత బాగుంటుంది, ఈ రోజు అభివృద్ధి అయిన సమితిలో, లక్ష జనాభా గలిగిన సమితిలో 5 హైస్కూల్స్, కొన్ని చోట్ల 10 హైస్కూల్స్ చొప్పున ఉన్నాయి. ఈ హైస్కూల్సుతో సమితికి ఏమి సంబంధం లేదు అక్కడ ఉన్న ఎం.ఎల్.ఎ. లకు గాని, ప్రజలకు గాని, ఎడ్యుకేషన్ కమిటీలకు గాని వీటితో ఏమి సంబంధం లేదు. అవి ఎట్లా నడుస్తూన్నాయో చూసే బాధ్యత లేదు. జిల్లాపరిషత్తు ఎడ్వైజరీ కమిటీలు ఉన్నాయన మనం ప్రచారం కోసం చెప్పుకోవచ్చు. కాని దాని వల్ల లాభం లేదు. అందువల్ల నా సూచన ఎమిటంటే ఈ హైస్కూల్సును నడిపే బాధ్యత సమితులకు అప్పగించి వాళ్ళు సక్రమంగా నడుపుతున్నారా లేదా తనిఖీ చేయడానికి డిస్ట్రిక్ ఎడ్యుకేషన్ కౌన్సిల్‌కు బాధ్యత ఇవ్వండి. అంతేకాని మీరు సక్రమంగా చేస్తారని నమ్మకంలేదు. మా ఉద్యోగిస్థులను అంటే డి. ఇ. ఓ. ను గాని మరెవరినైనా పంపించి చూస్తామనే వద్దని మంచిది కాదు. అందువల్ల గవర్నమెంట్ ఎమెండ్‌మెంట్ పెట్టి హైస్కూల్సును నిర్వహించే బాధ్యతను కూడా పంచాయతి సమితులకు అప్పగించాలని నా అభిప్రాయం నా సవరణ ఒరిజినల్‌గా అలాగే పెట్టాం. మా సవరణను విరమించుకోమని చెప్పకుండా మీరు అంగీకరిస్తే దీనివల్ల వికేంద్రీకరణ ఇంకా ఎక్కువ అవుతుంది.

